

అంబర్‌పేట అనంతరాంనగర్‌లోని ఏకదంతుడి విగ్రహానికి పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ఎర్రబోలు నర్సింహారెడ్డి



గంగపుత్ర కాలనీ యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన గణనాథుడికి పూజలు చేసిన ఎమ్మెల్యే గోపాల్, గోరఖ్‌నాథ్, శ్రీకాంత్



నల్లకుంటలోని గణనాథుడికి పూజలు చేసిన బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి శృతి, నల్లకుంట కార్పొరేటర్ అమృత, ఆనంద్‌గౌడ్, నాయకులు, తదితరులు



బర్కత్‌పురలోని వినాయకుడి పూజలో పాల్గొన్న కార్పొరేటర్ కన్నె ఉమాదేవి, సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేష్‌యాదవ్ తదితరులు

ఓం విఘ్నరాజాయ నమః

ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల్లోని మండపాల్లోని గణనాథ విగ్రహాలకు భక్తిశ్రద్ధలతో భక్తులు పూజలు చేస్తున్నారు. ఏడోరోజైన మంగళవారం కూడా ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గణేష్ విగ్రహానికి, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, కాలేరు వెంకటేష్, ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్ ప్రత్యేక పూజలు చేశారు. కవాడిగూడ, చిక్కడపల్లి, ముషీరాబాద్, గోల్నాక, బర్కత్‌పుర, రాంనగర్, నల్లకుంట, అంబర్‌పేట, కాచిగూడ, బర్కత్‌పుర ప్రాంతాల్లో వినాయక విగ్రహాలకు భక్తులు, మండప నిర్వాహకులు, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ తదితర పార్టీల నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. మండపాల వద్ద అన్నదానకార్యక్రమాలను నిర్వహించారు.

- ముషీరాబాద్/ అంబర్‌పేట నియోజకవర్గాల జోన్‌బృందం, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి)



దోమలగూడల శివాజీయూత్‌అసోసియేషన్ ఆధ్వర్యంలోని గణనాథుడి పూజల్లో కవాడిగూడ కార్పొరేటర్ రచనశ్రీ, బీజేపీ నేతలు



బాపూజీనగర్‌లో గణపతికి పూజలు చేసిన కార్పొరేటర్ సుప్రియానవీన్‌గౌడ్, కంచి ముదిరాజ్ తదితరులు



శక్తియూత్ అసోసియేషన్ ముషీరాబాద్‌లోని గణేష్‌కు పూజలు చేసిన ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్, అసోసియేషన్ నాయకులు శ్రీనివాస్‌యాదవ్, శ్రీనివాస్‌యాదవ్ తదితరులు



బాగ్‌లింగంపల్లిలోని గణనాథుడి పూజలో రాంనగర్ కార్పొరేటర్ కె.రవిచారి తదితరులు



తాళ్లబస్తీలో వినాయక మండపం వద్ద అన్నదానం



గోల్నాక డివిజన్ గోవింద్‌నగర్‌లోని వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని గణేషుడికి పూజలు చేస్తున్న మాజీ కార్పొరేటర్ పద్మా వెంకటేష్ తదితరులు



నల్లకుంట మయూరి సాంస్కృతిక సమైక్య సంస్థ ఆధ్వర్యంలోని మండపంలో గణనాథుడి పూజలో ఈస్ట్‌జోన్ అదనపు డీసీపీ జోగుల నర్సయ్య తదితరులు



కాచిగూడ చప్పల్‌బజార్‌లోని గణనాథుడికి పూజలు చేస్తున్న జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్ లీడర్ దిడ్డి రాంబాబు తదితరులు



శాస్త్రినగర్‌లోని భారీ గణనాథుడికి పూజలు చేసిన బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ, అసోసియేషన్ అధ్యక్షుడు అరుణ్, నాయకులు శ్రీధర్‌రెడ్డి, శివముదిరాజ్, దీన్‌దయాల్‌రెడ్డి తదితరులు



పార్శిగుట్టలో గణపతి పూజలో పాల్గొన్న బీఆర్ఎస్ యువజన నాయకుడు ముఠా జైసింహ తదితరులు



అంబర్‌పేట ప్రేమ్‌నగర్‌లో ఓం శాంతి యూత్ గణేష్ మండల్ ఆధ్వర్యంలోని గణపతి ప్రత్యేక పూజల్లో యూత్‌సభ్యులు, చిన్నారులు



పూజల్లో బాలికలు



వినాయకచవితి వేడుకల్లో ఇండియన్ బ్యాంక్ అపార్ట్‌మెంట్స్‌లో ఏర్పాటు చేసిన గణపతి వద్ద నాట్యసంస్థ కురుగంటి కళాక్షేత్రం నిర్వాహకురాలు రాధిక, శిష్యబృందం



శాస్త్రినగర్‌లో భోలానాథ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని గణనాథుడికి పూజలో పాల్గొన్న అసోసియేషన్ నాయకులు



రాంనగర్ గుండూలో గణనాథుడి పూజలో పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఎం.నాగేష్ ముదిరాజ్ తదితరులు



రాంనగర్‌లోని గణనాథుడి పూజలో పాల్గొన్న రాంనగర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సుధాకర్‌గుప్తా తదితరులు



టీడీపీ నగర కార్యాలయంలోని గణపతి పూజలో పాల్గొన్న టీడీపీ నాయకుడు పి.సాయిబాబా, నల్లెల కిషోర్, నిర్వాహకులు



చైతన్యయూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని గణపతి పూజలో బీజేపీ నేత సాయికృష్ణయాదవ్ తదితరులు



రాంనగర్ గుండూలో హిందూవర్గీయ సమితి ఆధ్వర్యంలోని గణనాథుడి వద్ద పూజలు చేస్తున్న నిర్వాహకులు తదితరులు



అశోక్‌నగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని వినాయక విగ్రహం వద్ద నిర్వాహకులు తదితరులు

వైఎస్ఆర్‌కు నివాళి



బర్కత్‌పుర చౌరస్తా వద్ద వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న హరినాథ్‌రెడ్డి, కేపీ.మురళీకృష్ణ తదితరులు

బర్కత్‌పుర, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): దివంగత మాజీ సీఎం డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలు దేశానికే రోల్‌మోడల్‌గా నిలిచాయని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎస్.హరినాథ్‌రెడ్డి అన్నారు. వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా బర్కత్‌పుర చౌరస్తా వద్ద సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కేపీ.మురళీకృష్ణ ఆధ్వర్యంలో వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఆయన మాట్లాడారు. రాష్ట్రానికి వైఎస్ఆర్ చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవిరెడ్డి విజితారెడ్డి, సీ.హెచ్.మురళీ, ఆర్.నర్సింగ్‌రావు, టి.లాలయ్యగౌడ్, లింగం, నందు, రాజేష్, సతీష్‌గౌడ్, వెంకట్‌గౌడ్, నానీకుమార్, కిరణ్ పాల్గొన్నారు.

వైఎస్ఆర్ పేదల సంక్షేమానికి విశేషంగా కృషి

చిక్కడపల్లి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేదల సంక్షేమానికి ఎంతో కృషి చేశారని ఎంపీ ఎం.అనిల్‌కుమార్‌యాదవ్ అన్నారు. వైఎస్ వర్ధంతి సందర్భంగా మంగళవారం గాంధీనగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నేత గుర్రం శంకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అనిల్‌కుమార్‌యాదవ్ మాట్లాడుతూ.. వైఎస్ఆర్ సేవలు ఎప్పటికీ చిరస్మరణీయుడని అన్నారు. తొలుత వైఎస్ చిత్రపటానికి ఆయన నివాళులర్పించారు.

వరద బాధితులకు రూ.6 లక్షల విలువైన సరుకులు



వరద బాధితులకు తీసుకెళ్తున్న సామగ్రిని చూపిస్తున్న స్వామి మునీశ్వరానంద, స్వామి వెంకటేశ్వరానంద

కవాడిగూడ, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా అపారంగా నష్టపోయిన కామారెడ్డి నియోజకవర్గం వరద బాధితులను ఆదుకునేందుకు రూ.6లక్షల విలువ చేసే సరుకులను తీసుకెళుతున్నట్లు భారత్‌సేవాశ్రమ్ నగర అధ్యక్షుడు స్వామిమునీశ్వరానంద, నగరకార్యదర్శి స్వామి వెంకటేశ్వరానంద తెలిపారు. మంగళవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని భారత్ సేవాశ్రమ్ నుంచి తీసుకెళ్లే సరుకులను వారు వివరించారు. బుధవారం ఉదయం తెల్లవారుజామున ఆశ్రమం నుంచి నిజామాబాద్ కామారెడ్డి నియోజకవర్గానికి బయలు దేదరి వెళ్లి, వరద బాధితులకు పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు.

లైబ్రరీని సందర్శించిన సీతాదయాకర్‌రెడ్డి

చిక్కడపల్లి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): చిక్కడపల్లిలోని హైదరాబాద్ నగర కేంద్రగ్రంథాలయాన్ని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్‌రెడ్డి మంగళవారం సాయంత్రం సందర్శించారు. గ్రంథాలయంలో బాలలకు అందుబాటులో ఉన్న పుస్తకాలు, సౌకర్యాలు, వసతుల గురించి ఈసందర్భంగా ఆమె ఆరాతీశారు. ప్రత్యేకించి లైబ్రరీలోఉన్న చిల్డ్రన్స్ సెక్షన్‌ను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం తన ఛాంబర్‌లో చైర్మన్‌ను సన్మానించారు. కార్యక్రమంలో గ్రంథాలయ ఉద్యోగులు చంద్రకళ, సీతామహాలక్ష్మి, అవినాష్‌రావు, వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకటేష్‌యాదవ్, బొల్లం మహేందర్, కృష్ణారెడ్డి, పీడీ.మహేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

కళలకు వెలుగులద్దిన ప్రతిభామూర్తి లక్ష్మీకాంతశర్మ



చక్రాల లక్ష్మీకాంతశర్మను జీవనసాఫల్యపురస్కారంతో సత్కరిస్తున్న అతిథులు

చిక్కడపల్లి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): సహస్ర చంద్రోదయాలు చూసిన నిత్యకృషీవలుడు, కళలకు వెలుగులద్దిన ప్రతిభామూర్తి చక్రాల లక్ష్మీకాంత శర్మ అని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ నృత్యశాఖ ఆచార్యులు, ప్రముఖ గాయకులు డీఎస్‌వీ శర్మ అన్నారు. శ్రీమానస ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి త్యాగరాయ గానసభలో ప్రముఖ రచయిత, దర్శకుడు చక్రాల లక్ష్మీకాంతశర్మ రచించిన శ్రీరామ సుగ్రీవ మైత్రి పద్యనాటక ప్రదర్శన జరిగింది. కుందుర్తి వెంకటకృష్ణ అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డీఎస్‌వీ శాస్త్రి ఈ సందర్భంగా లక్ష్మీకాంత శర్మను జీవనసాఫల్యపురస్కారంతో సత్కరించి, పౌరాణిక నాటక కళాశిరోమణి బిరుదును ప్రదానం చేశారు. అనంతరం చిట్టా వేంకటశివప్రసాద్, ముదిగొండ విశ్వేశ్వరశర్మ, జొన్నలగడ్డ జగన్మోహనరావు, మల్లాది బాస్కర్, డా.అంబల్ల జనార్దన్, బి. రామమూర్తి, ఉమ్మడిశింగు రాఘవరావు, విశ్రాంత న్యాయమూర్తి నేరెళ్ల మాల్యాద్రి, కల్యాణశ్రీ, వారచంద్రశేఖర్ తదితరులు ప్రసంగించారు. మానస ఆర్ట్స్ కార్యదర్శి రఘుశ్రీ, కన్వీనర్స్ కోకాభవాని, నాగ చంద్రశేఖర్, పప్పుల శ్రీనివాస్, పరమేశం, కిషోర్‌కుమార్, దేవసేన, ఫణి, తిరుమలబి, రత్నాకర్, భరద్వాజ్, జీఎస్ కుమార్ పాల్గొన్నారు.

'తూనికలు, కొలతల శాఖ'లో పిచ్చిమొక్కలు

చిక్కడపల్లి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): గోల్కొండ చౌరస్తాలోని తూనికలు, కొలతలశాఖ కంట్రోలర్ కార్యాలయం ఆవరణలో ఉన్న ఇన్‌స్పెక్టర్ చాంబర్‌ముందు పిచ్చిమొక్కలు పెరిగి భయంకరంగా మారింది. పక్కనే నూతన భవనాన్ని నిర్మిస్తున్నా కూడా అది అసంపూర్తిగా ఉండి వినియోగంలోకి రాకపోవడంతో పిచ్చిమొక్కలు మొలిచాయి. ఇటుపక్కనే ఇన్‌స్పెక్టర్ సంజయ్‌కృష్ణ చాంబర్ ఉంది. దాని ముందు పిచ్చిమొక్కలు మొలచి కార్యాలయంలోకి వెళ్లడానికి లేకుండా తయారైంది. పిచ్చిమొక్క నడుమ విషపురుగులు చేరి ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని సిబ్బంది భయపడుతున్నారు. ఇప్పటికైనా పిచ్చిమొక్కలు తొలగించాలని సిబ్బంది కోరుతున్నారు.

కళల ప్రతిభామూర్తికి బిరుదు ప్రదానం

చిక్కడపల్లి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): రామానుజ కళా సాంస్కృతిక నైపుణ్యాభివృద్ధి సంస్థ, ది మ్యూజిక్ అకాడమీ హైదరాబాద్ ఆధ్వర్యంలో మంగళవారం త్యాగరాయగానసభలో ప్రసిద్ధ టాప్ గ్రేడ్ మృదంగ కళాకారుడు, ఆకాశవాణి విశ్రాంత నిలయ కళాకారులు వి.గోపాలకృష్ణన్‌కు మృదంగ కళాప్రవీణ బిరుదుతో సత్కరించారు. కృష్ణం వందే జగద్గురుం అనే శీర్షికతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రసిద్ధ మృదంగ విద్వాంసులు పద్మశ్రీ డా.ఎల్లా వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా, కేంద్రమాజీ మంత్రి డా. ఎస్.వేణుగోపాలచారి, సంగీత విద్వాంసులు డా.రాఘవాచార్యులు, వైద్యనాథన్, డిఎస్ఆర్‌మూర్తి, నారాయణన్, సూరి వెంకటేశ్వర్లు, కూచిపూడి నృత్యగురువులు మౌనిక, గౌతమి, కృష్ణప్రియ, శ్రీదేవి, నడాదూర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బీఎస్ఎస్ కమిటీ అధ్యక్షుడిగా నర్సింహ

ముషీరాబాద్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): శాంతి భారత్ సేవా సమాజ్(ఎస్‌బీఎస్ఎస్) కమిటీ అధ్యక్షుడిగా ఇందిరానగర్‌కు చెందిన నందగిరి నర్సింహ మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమిటీ ఉపాధ్యక్షులుగా కె.ఎల్.సత్యనారాయణ, ఎం.జె.అమర్‌నాథ్, ప్రధానకార్యదర్శిగా ఏఎల్.నర్సింగ్‌రావు, కార్యదర్శిగా హరిబాబు, కమిటీ చైర్మన్ బి.నర్సింగ్‌రావు, పంచాయతీ కమిటీ చైర్మన్ సుక్క బాల నర్సింహ్మ, కోశాధికారిగా కె.ఎస్.వెంకటరమణ, దేవాలయ కమిటీ చైర్మన్‌గా గుండ్ల రాజు, కార్యదర్శిగా కె.ఎం.మోహన్‌బాబు, తదితరులు ఎన్నికయ్యారని నర్సింహ తెలిపారు.

డిప్యూటీ సీఎంను కలిసిన నాగభూషణం



డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను మంగళవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జి.నాగభూషణం ఆధ్వర్యంలో ప్రముఖ పారిశ్రామికవేత్త అజయ్, మున్నాలాల్ ఆగర్వాల్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు కైలాష్, రాష్ట్ర నాయకుడు సంతోష్‌గుప్తా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అజయ్ రాష్ట్రంలో జర్మనీ టెక్నాలజీతో ఏర్పాటు చేసే సోలార్ పవర్ ప్రాజెక్ట్ నివేదికను అందజేసినట్లు జి.నాగభూషణం తెలిపారు. - రాంనగర్

పేదబ్రాహ్మణ విద్యార్థులకు 'శ్రీవైష్ణవి' చేయూత

నల్లకుంట, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఎంతో ప్రతిభ ఉన్న పేద బ్రాహ్మణ విద్యార్థుల విద్యాభ్యాసానికి శ్రీవైష్ణవి చారిటబుల్ ట్రస్ట్ చేయూత ఇస్తుందని చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు పోచంపల్లి రమణారావు పేర్కొన్నారు. మంగళవారం నల్లకుంటలోని సెయింట్ మేరీస్ ఇంజనీరింగ్ కాలేజీల ఫస్ట్ ఇయర్ విద్యార్థిని మనస్వినీ తండ్రి గూడా జయరాంకు రూ.80 వేల చెక్కును పోచంపల్లి రమణారావు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేశ్‌ముఖ్ రమాకుమార్, డి.అశోక్‌కుమార్, మంత్రి లీలాబాయి, గూడా రాజేశ్వరరావు తదతరులు పాల్గొన్నారు.

చిన్న, మధ్యతరగతి వ్యాపారులను వేధించొద్దు: టీడీపీ

రాంనగర్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): చిన్న, మధ్యతరగతి వ్యాపారులను కమర్షియల్ టాక్స్ అధికారులు వేధించడం ఆపివేయాలని లేనిపక్షంలో టీడీపీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని ఆ పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షుడు పి.సాయిబాబా, హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ప్రధానకార్యదర్శి నాగు నగేష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం టీడీపీ నగర కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యాపారులకు అధికారుల వేధింపులు ఎక్కువయ్యాయని ఆరోపించారు.



రవీంద్రనాయక్‌ను సత్కరించిన అసోసియేషన్ నేతలు

నియామక ఉత్తర్వులు ఇవ్వాలి

తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్

నల్లకుంట, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మెడికల్ హెల్త్ సర్వీస్ రిక్రూట్‌మెంట్ బోర్డులో పెండింగ్‌లో ఉన్న 732 ఫార్మసీ ఆఫీసర్స్ పోస్ట్ ప్రొవిజనల్ మెరిట్ లిస్టులో విడుదల చేసిన నియామక ఉత్తర్వులు ఇవ్వాలని తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బత్తిని సుదర్శన్‌గౌడ్, అసోసియేట్ అధ్యక్షుడు జె.అశోక్‌లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం నగరంలోని ఫార్మసీ ఆఫీసర్స్ (రెగ్యులర్, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్) సమస్యల పై వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ సర్వే సంగీత, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రవీంద్ర నాయక్, మెడికల్ హెల్త్ సర్వీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఇన్‌చార్జి ఏడీ.చంద్రశేఖర్, అడిషనల్ డైరెక్టర్ శశిశ్రీకి వారు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా హైదర్‌గూడలో వారు విలేకరులతో మాట్లాడుతూ 104లో పనిచేస్తున్న ఫార్మసీ ఆఫీసర్స్‌కు కంటిన్యూయేషన్ ఇచ్చి 5నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు శ్యాంసుందర్, శరత్‌బాబు, ఎం.యాదయ్య, శ్రీధర్‌రెడ్డి, ప్రకాష్‌రావు, పద్మజ నారాయణ, శ్రీహరి, జంగయ్య, ఆనంద్‌కుమార్, ఆలేఖ్య, రాధిక, వందన, ఎలిజబెత్, భానుప్రియ తదితరులు పాల్గొన్నారు.

కాళోజీకి నివాళి

చిక్కడపల్లి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి):త్యాగరాయగానసభ ఆధ్వర్యంలో ఎందరో మహానుభావులు కార్యక్రమ పరంపరలో భాగంగా మంగళవారం కాళోజీ నారాయణరావు యాదిలో సంస్మరణ సమావేశం గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీపీఎం నేత, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి మాట్లాడుతూ నాటి నిజాం నవాబు పాలన రజాకార్ల అకృత్యాలకు వ్యతిరేకంగా కాళోజీ నారాయణరావు ఎదిరించి నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘసేవకులు ఆత్మీయనిర్మల, స్వాతి చౌదరి, వ్యక్తిత్వ వికాసనిపుణుడు గాంధీ, గానసభ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్ రైటర్ల ఉపాధిని కాపాడాలి

చిక్కడపల్లి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): అశోక్‌నగర్‌లోని చిక్కడపల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద పనిచేస్తున్న పలువురు డాక్యుమెంట్ రైటర్లు ఉపాధి కోల్పోతున్నారని టీజేఎస్ ముషీరాబాద్ కన్వీనర్ మెరుగు శ్రీనివాస్‌యాదవ్ ఆరోపించారు. తాము చెప్పిన డాక్యుమెంట్ రైటర్ల వద్దకే వెళ్లి రిజిస్ట్రేషన్‌కు అవసరమయ్యే డాక్యుమెంట్‌ల తయారీ చేయించుకోవాలని కార్యాలయం సిబ్బంది కొందరు చెబుతున్నారని, దాని వల్ల తమవద్దకు ఎవరూ రావడంలేదన్నారు. ఇప్పటికైనా సబ్‌రిజిస్ట్రార్ జోక్యంచేసుకుని న్యాయంచేయాలని ఆయన కోరారు.

బీజేపీ సెంట్రల్ జిల్లా కోశాధికారిగా సూర్యప్రకాష్‌సింగ్

బర్కత్‌పుర, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా కోశాధికారిగా బర్కత్‌పురకు చెందిన ఎ.సూర్యప్రకాష్‌సింగ్ నియమితులయ్యారు. సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్‌రెడ్డి ఈ నియామక ఉత్తర్వులు జారీచేశారు. సామాన్య కార్యకర్త నుంచి సెంట్రల్ జిల్లా కోశాధికారిగా సూర్యప్రకాష్‌సింగ్ రెండోసారి నియమితులు కావడం గమనార్హం.